## ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం

## వ్యవసాయ వాతావరణ పరిశోధన కేంద్రం

## వ్యవసాయ పరిశోధన సంస్థ, రాజేంద్రనగర్, హైదరాబాద్.

**బులెటిన్ నెం. XXXIV/94/2023**

# రాష్ట్ర రైతాంగానికి

# వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు

**తేది: 25.11.2023 (శనివారం) నుండి 29.11.2023 (బుధవారం) వరకు**

**గ్రామీణ కృషి మౌసమ్ సేవ పథకం (GKMS Project)**

**భారత వాతావరణ శాఖ, న్యూఢిల్లీ.**

**గత మూడు రోజుల వాతావరణం:**

గడిచిన మూడు రోజులలో రాష్ట్రంలో చాలా చోట్ల తేలికపాటి వర్షాలు కురిసాయి. పగటి ఉష్ణోగ్రతలు 28 నుండి 34 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 15 నుండి 24 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణం:**

**హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదు రోజులలో రాష్ట్రంలో అక్కడక్కడ తేలికపాటి నుండి ఓ మోస్తారు వర్షాలు కురిసే సూచనలున్నాయి.. పగటి ఉష్ణోగ్రతలు 28 నుండి 34 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 15 నుండి 22 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.**

**వాతావరణ ఆధారిత వ్యవసాయ సలహాలు**

- రాబోవు ఐదు రోజులలో తేలికపాటి నుండి ఓ మోస్తరు వర్షలు కురిసే సూచనలుఉన్నందున పంటల కోతలను వాయిదా వేసుకోవాలి.
- కోసిన పంటలను ముందు జాగ్రత్తగా సురక్షిత ప్రాంతానికి తరలించవలెను.
- కోసిన పంటల దిగుబడులను మార్కెట్ కి తరలించడం వాయిదా వేసుకోవాలి.
- మార్కెట్ కు తరలించిన ధాన్యం తడవకుండా టార్పాలిన్ తో కప్పి వుంచవలెను.
- రాబోవు ఐదు రోజులలో వర్షలు కురిసే సూచనలుఉన్నందున పంట పొలాలలో మందుల పిచికారి చేయడం తాత్కాలికంగా వాయిదా వేసుకోవాలి.
- నీటి వసతి గల ప్రాంతాలలో రబీ వరి నారుమడిని నవంబర్ 15వ తేదీ తరువాత పోసుకోడానికి అనుకూలం.
- రబీ వరి నామడిని పోసుకోవడం నవంబర్ 30వ తేదీ వరకు పూర్తి చేసుకోవాలి.
- రబీలో స్వల్ప కాలిక వరి రకాలతో నారు పోసుకోవడానికి అనుకూలం.

ప్రధాన శాస్త్రవేత్త (అగ్రానమి)& అధిపతి